# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE (ECHO GROUP)

*India's National Spiritual Newspaper*

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXVII | YEAR OF OUR LORD JESUS CHRIST, APRIL 2022 | NO. 5


**పరిశుద్ధ గ్రంథము**
**దయతో ఈ వాక్యభాగమును**
**కంఠస్థము చేయండి**
**దేవుని స్తుతించుడి!**

**- 1 యోహాను 4 : 7-14**

7. ప్రియులారా, మనము ఒకనినొకడు ప్రేమింతము, ఏలయనగా ప్రేమ దేవుని మూలముగా కలుగుచున్నది, ప్రేమించు ప్రతివాడును దేవుని మూలముగా పుట్టినవాడై దేవుని ఎరుగును.
8. దేవుడు ప్రేమాస్వరూపి, ప్రేమలేని వాడు దేవుని ఎరుగడు.
9. మనము ఆయన ద్వారా జీవించునట్లు, దేవుడు తన అద్వితీయ కుమారుని లోకము
ేవుడు మనయందుంచిన ప్రేమ ప్రత్యక్షపరచబడెను.
10. మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి, మన పాపములకు ప్రాయశ్చిత్తమైయుండుటకు తన కుమారుని పంపెను, ఇందులో ప్రేమయున్నది.
11. ప్రియులారా, దేవుడు మనలను ఈలాగు ప్రేమింపగా మనమొకనినొకడు ప్రేమింపబద్ధులమైయున్నాము.
12. ఏ మానవుడును దేవుని ఎప్పుడును చూచియుండలేదు, మనమొకనినొకడు ప్రేమించిన -యెడల దేవుడు మనయందు నిలిచియుండును, ఆయన ప్రేమ మనయందు సంపూర్ణమగును.
13. దీనివలన మనము ఆయనయందు నిలిచియున్నా -మనియు ఆయన మనయందున్నాడనియు తెలిసికొను -చున్నాము, ఏలయనగా ఆయన మనకు తన ఆత్మలో పాలు దయచేసియున్నాడు.
14. మరియు తండ్రి తన కుమారుని లోకరక్షకుడుగా ఉండుటకు పంపియుండుట మేము చూచి, సాక్ష్యమిచ్చుచున్నాము.

# యేసు యొక్క సిలువ!

## THE CROSS OF JESUS!

-సహోదరుడు. యమ్. పాల్‌రాజ్

సిలువను గూర్చిన వార్త, నశించుచున్న వారికి వెఱ్ఱితనము గాని రక్షింపబడుచున్న మనకుదేవుని శక్తి ( 1 కొరింథీ.... 1 : 18).

ఒకప్పుడు సిలువ శాపము యొక్క గుర్తుగా పరిగణించబడినది. అయితే యేసుక్రీస్తు యొక్క సిలువకారణమున, అది ఎంతమాత్రము శాపము యొక్క గుర్తుగా పరిగణించబడలేదు గాని రక్షణ మరియు ప్రేమ యొక్క గుర్తుగా పరిగణించ బడినది. నేడు మిలియన్ల సంఖ్యలో స్త్రీ, పురుషులు వారియొక్క మెడలో ప్రేమ మరియు ఆశీర్వాదమునకు గుర్తుగా సిలువను ధరించుకొను చున్నారు. బైబిల్ సెలవిచ్చునదేమనగా, మ్రానుమీద వ్రేలాడిన ప్రతివాడును శాపగ్రస్తుడు (గలతీ.... 3:14). అయితే యేసుక్రీస్తు దానిని రక్షణ మరియు ప్రేమకు గుర్తుగా మార్చివేశాడు! ఏది ఏమైనా యేసు సిలువమీద చనిపోవుటకు ఎన్నుకొనలేదు, అయితే యూదులు మరియు రోమీయులు ఆయనను ఒక నేరస్థుడిగా పరిగణించి ఈ శిక్షను ఆయనకు విధించారు.

### ప్రపంచము ఏ విధముగా చూస్తుంది?

సిలువమీద యేసు మరణమును ప్రపంచము ఏ విధముగా చూస్తుంది? 20వ శతాబ్ధపు బ్రిటిషు కవి మరియు తత్వవేత్తయైన టి.యస్. ఏలీయాట్ చెప్పినదేమనగా, సిలువ అనునది సర్వోన్నతమైన బలియొక్క సిలువ గుర్తుయై యున్నది. ఇది ప్రపంచయావత్తు గుర్తుగా ఉన్నది. సిలువ అనునది అన్ని సమయాలకు ప్రపంచమంతటు వారసత్వముగా ఇవ్వబడినది. భారతదేశము యొక్క గొప్ప తత్వవేత్తయైన డాక్టర్ యస్. రాధక్రిష్ణ సెలవిచ్చినదేమనగా, సిలువ అనునది దుఃఖము మరియు బాధకు గుర్తుగా ఉంటున్నది, 15వ శతాబ్ధపు కవి మరియు తత్వవేత్తయైన థామస్ ఎ. కెంపిస్ క్రీస్తు అనుకరణ అను తన పుస్తకములో ఈ విధముగా చెప్పాడు, సిలువయే రక్షణ, జీవము, మన శత్రువుల నుండి రక్షణ, సిలువ పరలోకము యొక్క మంచితనమును మనకు ఇస్తుంది, సిలువ అనునది మంచి యొక్క శిఖరము మరియు సిలువ అనునది పరిశుద్ధత యొక్క పరిపూర్ణత. పౌలు ప్రకారముగా, రక్షింపబడినవారికి, ఇది దేవుని యొక్క శక్తి.

అనేకమంది ప్రకృతి సంబంధులు సిలువను గూర్చిన వార్తను వెఱ్ఱితనముగా చూచుదురు. అయితే రక్షింపబడుచున్న మనకు అది దేవుని శక్తియైయున్నది. సిలువను గూర్చి ధ్యానించటము చేత మనము ప్రోత్సహించబడతాము.

### సిలువయొక్క భయంకరమైన సంఘటనలు!

తాను సిలువమీద చనిపోవుదునని యేసు ఎరుగును, ఏలయనగా నేరస్థులకు విధించు ఉన్నత శిక్ష సిలువ శిక్షయై ఉంటున్నది. కఠినస్థులైన యూదులు మరియు రోమీయులచేత యేసు నేరస్థుడుగా పరిగణించబడ్డాడు. యూదులకు ఆయన ధర్మశాస్త్రమునకు వ్యతిరేకముగాను మరియు వారి ప్రాచీన సాంప్రదాయమునకు ఒక బెదరింపుగాను ఉన్నాడు. రోమీయులు వారి యొక్క నిరంతర అధికారము కొరకు యూదులను శాంతింపజేయాలని కోరుకున్నారు. యేసు తన సిలువకు ముందే తన మరణమును ఎరుగును. ఆయన తన శిష్యులకు దీనిని తెలియజేశాడు. అయితే వారు దానిని తీవ్రంగా తీసుకొనలేదు. ఏలయనగా వారి యజమానియైన యేసు పట్ల వారి ప్రేమ వారి కన్నులకు మరియు మనస్సులకు గ్రుడ్డితనమును కలుగజేసినది.

మరణశిక్ష విధింపబడిన వ్యక్తిని జంతువు కంటే హీనముగా చూచేవారు.

...... తరువాయి భాగము 3వ పేజిలో

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## from your dearly beloved brother...



..... నీవు నమ్మినయెడల దేవుని మహిమ చూతువు - ( యోహాను 11 : 40).



### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.


CHIEF EDITOR
Angeline Selvakumari Henry, M.A., M.Ed.

MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.

ADMINISTRATION
Bro. N. Prakasam, M.A., General Manager

EDITORIAL BOARD
Sis. Jesy Veena Sam
Bro. M. Paulraj, M.A., B.Ed.
Sis. Serena Bevin, M.A., M.Phil., B.Ed.



EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 95661 31858

E.mail ID
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com

YOUTUBE CHANNEL
Echo of His Call


ప్రభువునందు ప్రియులైన సహోదరులకు,

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు నామములో మేము మీకు శుభములు తెలియజేయుచున్నాము.

మీ నిరంతర ప్రార్థనలు మరియు సహకారముచేతనే మా పరిచర్యలు, ప్రత్యేకముగా మా ప్రార్థన పరిచర్య, 16 భాషలలో మాస పత్రిక, సంఘ పరిచర్యలు, ఆన్‌లైన్ హిందీ బైబిల్ కళాశాల, కరస్పాండెన్స్ కోర్సులు, సువార్త ముద్రణాయంత్రము, పిల్లల పరిచర్య, వైద్య పరిచర్య మరియు గ్రామ ఉన్నత పాఠశాల అను మొదలగునవి చక్కగా పనిచేయుచున్నవి. ఆయన కనికరమును బట్టి మేము ఆయనను స్తుతించుచున్నాము.

ఇటీవల కాలములలో, మా సువార్తపనికి మరియు మా సువార్త పనివారికి అనేక మార్గములలో ఎక్కువ సంఖ్యలో వ్యతిరేకతలు మరియు ఆటంకములను మేము ఎదుర్కొనుచున్నాము. మేము ఎంతో జాగ్రత్తగా గమనించినప్పుడు మేము గమనించినదేమనగా ఈ సమస్యలు సృష్టించుటకు కారకులు సంఘములనుండి అనేకసార్లు సహాయము పొందినవారు మరియు వారి యౌవనదినములలో క్రైస్తవ సంస్థలలో చదువుకున్నవారు. వారు ఎక్కడైతే చదువుకున్నారో ఆ క్రైస్తవ పాఠశాలలు మరియు కళాశాలల పేర్లు చెప్పడానికి వారు ఎంతగానో గర్వపడతారు. అయితే ఇప్పుడు వారు క్రైస్తవ చారిటీ సంస్థలు మరియు సంఘములను ద్వేషించుదురు.

ఈ ద్వేషమునకు వెనుకఉన్న కారణము ఏమిటి? మనము దీనిని గురించి లోతుగా ధ్యానించినప్పుడు, నిందలో కొంత భాగము మనమీదనే ఉన్నట్లుగా అర్థమవుతుంది ఏలయనగా మన దేవుని సేవకులు మరియు ఆదినములలోని విద్యావంతులు వారిపై ప్రభావము చూపడములో విఫలమయ్యారు మరియు నిజాయితీ మరియు అందరిపట్ల కనికరమును చూపటములో విఫలమయ్యారని అర్థమవుతుంది. వారు కూడ నిజమైన సమర్పణతో పనిచేయలేదు!

దీనిని నేను ఒక ఉదాహరణతో వివరిస్తాను. నేను చదివిన ప్రభుత్వ పాఠశాలలో క్యాథలిక్ సంఘ సభ్యుడైన శ్రీ థామస్ అను పేరు కలిగిన ఉపాధ్యాయుడు ఉండేవాడు మరియు మరొక క్రైస్తవ సంఘములో సభ్యుడైన శ్రీ జాన్సన్ అను మరొక ఉపాద్యాయుడు ఉండేవాడు. వారు వారియొక్క టీచింగ్ పద్ధతిలో ప్రమాణమును ఆసక్తిని మరియు తలాంతును ఏర్పరచారు. వారు వారి క్రియలలో మంచి ఉదాహరణను, వస్త్రధారణను మరియు పద్ధతులను ఏర్పరచారు. కాబట్టి అనేకమంది విద్యార్థులు వారి గుణములను జీర్ణించుకున్నారు మరియు ఆ విద్యాసంస్థలనుండి బయటకు వచ్చారు మరియు దేవునియొక్క నిజమైన భయములో మంచి గుణములు కలిగిన మనుష్యులుగా భయటికి వచ్చారు. నేను కూడ వారిలో ఒకడను.

మరొకవైపు, క్రైస్తవ పాఠశాలలు మరియు కళాశాలలయందు చదువుకున్న అనేకమంది ప్రజలను మరియు ఏదో ఒక సహాయము కొరకు క్రైస్తవ సంఘములకు హాజరయ్యారు. క్రైస్తవ వైద్యశాలలనుండి వారు పొందుకున్న వైద్య చికిత్స కారణముచేత అనేకులు నూతన జీవమును పొందుకున్నారు ఈ విధముగా అనేకులు అనగా ఎవరైతే సహాయమును పొందుకున్నారో వారు దేవుని వాక్యమును మరియు ఆయన సేవకులను ద్వేషించుదురు మరియు వ్యతిరేకించుదురు!


Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) BIBLECOR - Postal Courses (3 languages) Online Courses Theological Correspondence Courses (2 languages) Church Planting Nehemiah Bible Colleges Gospel Printing Press Great Commission Partners St. Paul's Matriculation School Crusades Community Development

దీనికి గల కారణము క్రైస్తవులలో మరియు క్రైస్తవ పనివారిలో మరియు క్రైస్తవ విద్యాసంస్థలలో ఉన్న పొరపాట్లు. నేరము మనమీదనే ఉన్నది ఏలయనగా మనము క్రీస్తును వారికి చూపటములో విఫలమయ్యాము.

భవిష్యత్తులో, క్రైస్తవులైన మనము మన జీవితములలో దేవుని నిజమైన పిలుపును ఖచ్చితముగా గమనించవలసియున్నది, మరియు మన ప్రార్థన జీవితములో మంచి ఉదాహరణను ఏర్పరచవలసియున్నది, జ్ఞానము కలిగిన పనులను మరియు చారిటబుల్ పనులను చేయవలసిన వారమైయున్నాము, ఆ విధముగా చేసినట్లయితే మనలను చూసినవారు కూడ మనవలె చేయుదురు మరియు దేవుని భయము కలిగియుంటారు. పాఠశాలలు మరియు కళాశాలలోని ఉపాధ్యాయులు మరియు దేవుని సేవకులు మన జీవితములలోని అన్ని భాగములలో మన ప్రభువైన యేసుక్రీస్తును ప్రతిబింబించే విధముగా నిజ క్రైస్తవ జీవితము జీవింప బద్ధులైయున్నారు. అప్పుడు మాత్రమే మనము ప్రజల యొక్క నిజమైన విడుదలను అనగా అన్ని బంధకములనుండి విడుదలను ఎదురుచూడగలము.

.... సత్యమును గ్రహించెదరు, అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును - యోహాను 8 : 32.

ప్రతిధ్వనించుపిలుపు యొక్క కుటుంబము దీనిని వారి హృదయములో భద్రపరచుకొని మరియు వారి ప్రార్థనలలో జ్ఞాపకముంచుకోవాలి!

క్రీస్తుయేసునందు మీ సేవకులు,

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అలెక్స్ శ్యాంసన్ శ్యామ్
(+91) 98412 71858 / 98410 71858,
E.mail : samselvaraj333@gmail.com

1వ పేజి తరువాయి భాగము.....

వారిని ఎవరు పట్టించుకోరు. సిలువవేయ బడుటకు ముందు, శిక్షకుగురియైన నేరస్థుడిని వస్త్రహీనుడిని చేసి చర్మముతో తయారుచేసిన కొరడాలతో కనికరము లేకుండ కొట్టుదురు. కొరడాలకు చివరిభాగమున విరిగిపోయిన ఎముక ముక్కలు లేక ఇనుము ముక్కలను ఉంచేవారు. అటువంటి కొరడాలతో 39 కొరడాదెబ్బలు కొట్టేవారు. వారు నేరస్థుడిని దాదాపు జీవములేనివాడిగా చేయుదురు. యేసుయందు ఏ పొరపాటు లేకపోయినప్పటికి అటువంటి శిక్షకు గురియయ్యాడు. రోమా అధిపతియైన పిలాతు- ఈయనయందు ఏ నేరమును నేను కనుగొనలేదు అని ప్రకటించాడు. అయితే శాస్త్రులు మరియు కఠినస్థులైన యూదులు ఆయన మరణము కొరకై కేకలువేశారు మరియు యేసుకు శిక్ష విధించబడునట్లు చేశారు. వారు నిర్దోషి రక్తమును చిందించారు! కీర్తనాకారుడు కొన్ని సంవత్సరముల క్రితమే ప్రవచనాత్మకముగా చెప్పినదేమనగా-దున్నువారు నా వీపు మీద దున్నిరి వారు చాళ్ళను పొడుగుగా చేసిరి (కీర్తనలు 129: 3).

## యేసు సిలువవేయబడ్డాడు!

సాధారణముగా సిలువవేయబడు స్థలము పట్టణమునకు బయట ఉంటుంది. శిక్షకు గురియైనవ్యక్తి ఆ స్థలమునకు వీధులమీద చెక్కతో చేయబడిన సిలువను మోసుకొనివెళ్లాలి. నేరస్థుడి నేరము బోర్డుమీద వ్రాయబడి అతనియొక్క మెడమీద వ్రేలాడదీయబడి ఉంటుంది. దీనివలన ఇతరులు చూస్తారు. సైనికులు కనికరము లేకుండ నేరస్థుడి యొక్క రహస్య భాగములను మాత్రమే కప్పి ఉంచి మిగిలిన శరీరముమీద వస్త్రములు లేకుండ చేయుదురు. నేరస్థుడు పగటియొక్క వేడిమిని మరియు రాత్రియొక్క చలిని భరించవలసి యుండెను. నేరస్థుడి యొక్క వీపు పొలమువలె దున్నబడుతుంది.

సిలువవేయబడు స్థలమున, నేరస్థుడు సిలువమీద పడుకొని తన రెండు చేతులను చాపి మరియు తన రెండు కాళ్లను ఒకదానిపైన ఒకదానిని ఉంచాలి. తరువాత వారి చేతులు మరియు కాళ్లు కట్టబడాలి లేక చీలలతో కొట్టబడాలి! యేసు శుక్రవారదినమున మేకులతో సిలువకు కొట్టబడ్డాడు. సిలువను రంధ్రములో ఉంచి త్రాడుతో నిటారుగా దానిని ఉంచాలి. మేకులతో కొట్టబడిన లేక బిగించబడిన వ్యక్తి ఆకాశము మరియు భూమికి మధ్యలో వ్రేలాడాలి. యూదులకు శనివారము విశ్రాంతి దినము కావున వారు ఆదినమున సిలువమీద ఎవరిని వ్రేలాడదీయుటకు అనుమతించరు. నేరస్థుడు శుక్రవారమే చనిపోయినట్లయితే, అతని కాళ్లు లేక చేతులు విరుగగొట్టబడవు లేక అతని జీవము ఇంకా శరీరములో ఉన్నట్లయితే, సైనికులు అతని చేతులను లేక కాళ్లను విరుగగొట్టి, నొప్పిని ఎక్కువగా చేసి త్వరగా చనిపోవునట్లు చేయుదురు. కొందరు సిలువమీద రోజుల తరబడి ఉంచుదురు, పిచ్చివారివలె చేయుదురు, ఎంతగానో కేకలు వేస్తారు మరియు తరువాత వారు పూర్తిగా ప్రాణమును విడుచుదురు.

ఇక్కడ, యేసు తాను సిలువవేయబడిన 6 గంటలకు అనగా శుక్రవారదినమే ప్రాణమును విడిచాడు. ఆయన ఉదయము 9 గంటలకు పాపపు, శాపపు గిన్నెను త్రాగి 12 గంటలకు ఆరోగ్యమును కోల్పోయి 3 గంటలకు ప్రాణమును విడిచాడు. కాబట్టి ఆయన అవయములు విరుగగొట్టబడలేదు. సందేహించిన సైనికుడు తన ఈటెతో ఆయన ప్రక్కను పొడిచి ఆయన మరణమును రక్తము మరియు నీరు బయటకు రావడము ద్వార ధృవీకరించాడు!

యేసుక్రీస్తు సిలువమీద ఏడు మాటలను పలికాడు, అవి క్రిందనున్న విధముగా ఉన్నాయి

1. తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను (లూకా 23: 34).
2. నేడు నీవు నాతో కూడ పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాను (లూకా 23 : 43).
3. అమ్మా, ఇదిగో నీ కుమారుడు అని తన తల్లితో చెప్పెను! తరువాత శిష్యుని చూచి యిదిగో నీ తల్లి అని చెప్పెను! (యోహాను 19 : 26,27).
4. ఏలీ, ఏలీ, లామా సబక్తానీ అని బిగ్గరగా కేకవేసెను. ఆ మాటకు నా దేవా, నా దేవా నన్నెందుకు చెయ్యి విడిచితివని అర్థము (మత్తయి 27 : 46).
5. అటు తరువాత సమస్తమును అప్పటికి సమాప్తమైనదని యేసు ఎరిగి, లేఖనము నెరవేరునట్లు నేను దప్పిగొనుచున్నాననెను (యోహాను 19 : 28).
6. యేసు ఆ చిరక పుచ్చుకొని సమాప్తమైనదని చెప్పెను (యోహాను 19 : 30).
7. అప్పుడు యేసు గొప్ప శబ్దముతో కేకవేసి- తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించు కొనుచున్నాననెను. ఆయన యీలాగు చెప్పి ప్రాణము విడిచెను ( లూకా 23 : 46).

## యేసు తన జీవితమును విసిరి పారవేయలేదు!

యేసు ఈ లోకములోనికి బలికొరకైన నిర్దోషమైన గొఱ్ఱెపిల్లగా వచ్చాడు.

ఎడ్లయొక్కయు మేకలయొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము కాబట్టి ఆయన ఈ లోకములో ప్రవేశించునప్పుడు ఈ విధముగా చెప్పెను.

బలియు అర్పణయు నీవు కోరలేదు గాని నాకొక శరీరమును అమర్చితివి. పూర్ణ హోమములును పాపపరిహారార్థబలులును నీకిష్టమైనవికావు. అప్పుడు నేను గ్రంథపు చుట్టలో నన్ను గూర్చి వ్రాయబడిన ప్రకారము, దేవా, నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నానంటిని (హెబ్రీ... 10 : 4-7).

కాబట్టి, యేసు మరణము ఒక బలిగా ముందే నిర్ణయించబడినది! బైబిల్ సెలవిచ్చునదేమనగా, దేవుడు లోకమును ఎంతగానో ప్రేమించెను కాగా తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతి వాడును నశింపక నిత్యజీవమును పొందునట్లు ఆయనను అనుగ్రహించెను (యోహాను 3:16). యేసే స్వయాన చెప్పినదేమనగా, అరణ్యములో మోషే సర్పమును ఏలాగు ఎత్తెనో, ఆలాగే విశ్వసించు ప్రతివాడును నశింపక ఆయన ద్వారా నిత్యజీవము పొందునట్లు మనుష్య కుమారుడు ఎత్తబడవలెను (యోహాను 3:14,15).

## యేసు పునరుత్థానము!

యేసు శుక్రవారము మధ్యాహ్నము సిలువమీద చనిపోయాడు. అయితే ఆయన మూడవ దినమున అనగా ఆదివారము పెందలకడ సమాధిలోనుండి లేచాడు! మరణము ఆయనను బంధించియుంచ లేకపోయినది! ఆయన యొక్క స్వంత మాటలలో, ఆయన చెప్పినదేమనగా-నేను మొదటివాడను కడపటివాడను జీవించు వాడను, మృతుడనైతిని గాని ఇదిగో యుగ యుగములు సజీవుడనైయున్నాను. మరియు మరణముయొక్కయు పాతాళలోకము యొక్కయు తాళపుచెవులు నా స్వాధీనములో ఉన్నవి ( ప్రకటన... 1: 18).

యేసు మరణ మరియు పునరుత్థానమునకు ముందు, నీతిమంతులమధ్య చనిపోయినవారు విశ్రాంతితీసుకొనుచున్నారు అనగా పాతాళ ములో విశ్రాంతి తీసుకొనుచున్నారు (యెషయా 57:2). అయితే దుర్మార్గుల ఆత్మలు పాతాళములోని మరొక భాగములో ఉన్నాయి అనగా ఎక్కడైతే అగ్ని ఆరిపోకుండ ఉంటుందో మరియు అగ్ని గంధకములు ఆరిపోకుండ ఉంటాయో ఆ ప్రదేశములో వీరు ఉందురు. నీతిమంతులుగా ఉండి మరణించినవారు ఎటువంటి బాధలు లేకుండ ఉందురు, దుష్టులుగా ఉండి మరణించి పాతాళములో ఉన్నటువంటివారి కేకలను నీతిమంతులు విందురు. యేసుయొక్క ఆత్మ పాతాళములోనికి వెళ్లి, విశ్రాంతి తీసుకొనుచున్న నీతిమంతులకు సువార్తను ప్రకటించి పరదైసైన మూడవ ఆకాశమునకు వారిని తీసుకొనివచ్చాడు! (2 కొరింథీ...12:2-4, ఎఫెసీ...4:8,9, కీర్తనలు 68:18). యేసు నీతిమంతులుగా ఉండి మరణించినవారికి గౌరవము మరియు గుర్తింపును వారు చేసిన పనిని బట్టి ఇచ్చాడు (హేబేలు మొదలుకొని బాప్తీస్మమిచ్చు యోహాను వరకు). ఆదాముయొక్క తీర్పుకు పైగా మనము కూర్చోవడము లేదు. దేవుని చేత ఎన్నుకొనబడిన మొదటి మనుష్యుడైన ఆదాము పతనము చెంది సర్వశక్తుడైన దేవుని నుండి కృపను పొందుకున్నాడు.

## యేసు మరొక ఆదరణకర్తను పంపును!

పరలోకములో తండ్రి కుడిపార్శ్వమున కూర్చొనియున్న పునరుత్థానుడైన యేసు, ఆదరణకర్తయైన పరిశుద్ధాత్మని పంపించాడు దీనిని మనము అపొస్తలుల కార్యములు 2:1వ వచనములో చూస్తాము. ఇప్పుడు, యేసు ఎంతమాత్రము మృతుడుగా లేడు, ఆయన సజీవుడుగా ఉండి మన మధ్యలో నివసించు చున్నాడు! బైబిల్ సెలవిచ్చునదేమనగా, తన స్వంత కుమారుని ఇచ్చుటకు వెనుతీయని దేవుడు తాను ఏర్పరచుకొనినవారికి సమస్తమును ఎందుకు ఇవ్వడు?

తన సొంతకుమారుని అనుగ్రహించుటకు వెనుకతీయక మన అందరికొరకు ఆయనను అప్పగించినవాడు ఆయనతో పాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు? (రోమా 8 : 32).

## పౌలు యొక్క అనుభవము ఏమిటి?

పౌలు దేవుని ప్రజలకు ఎదురుతిరిగినవాడు. అతడు బెన్యామీను గోత్రమునకు చెందినవాడు. అతడు ధర్మశాస్త్రమును చదువుకున్నవాడు. అతడు పరిసయ్యుడు. ధర్మశాస్త్రప్రకారము అతడు హింసించకూడదు. అయితే తన స్నేహితులతో కలసి దమస్కు మార్గమున వెళ్లుచున్న సమయమున అనగా ప్రధానయాజకుని యొద్దనుండి దమస్కులో ఉన్న క్రైస్తవులను హింసించుటకు వెళ్లుచున్న సమయములో అకస్మాత్తుగా ప్రకాశవంతమైన వెలుగును చూచెను. అతడు ఎవరిని చూడలేకపోయాడు గాని ప్రభువైన యేసు అతనితో సౌలా, సౌలా, నీవెందుకు నన్ను హింసించుచున్నావు? అని మాట్లాడటము విన్నాడు. మరియు పౌలు ప్రభువా, నీవు ఎవడవు? అని అడిగాడు. నేను నీవు హింసించుచున్న యేసును అని ఆయన అతనితో చెప్పెను. మునికోలలకు ఎదురు తన్నుట కష్టమని ఆయన అతనితో చెప్పెను. ఆశ్చర్యపోయిన పౌలు వణుకుచు ప్రభువా, నేను ఏమి చేయాలి? అని అడిగాడు. ప్రభువు అతనితో లేచి పట్టణములోనికి వెళ్లుము, అక్కడ నీవు ఏమి చేయవలెనో? అది నీకు తెలుపబడును అని చెప్పెను (అపొస్తలుల..... 9 : 4-6). అక్కడ యేసు శిష్యుడైన అననీయ అతనిని కలిసి అతని కొరకు ప్రార్థన చేసెను. పోయిన చూపును అతడు తిరిగి పొందుకున్నాడు. తిరుగుబాటుదారుడైన పౌలును రాజులకు మరియు అన్యజనులకు సువార్త ప్రకటించు టకొరకై ఎన్నుకున్నాడు. తరువాత అతడు యేసుక్రీస్తు యొక్క ప్రధాన శిష్యుడయ్యాడు మరియు సువార్త కొరకు చనిపోవుటకు కూడ సిద్ధముగా ఉండెను. ప్రభువు ప్రజలందరు తనకు సేవచేయాలని పిలుచుచున్నాడు. అతడు దేవుడిని తన తుది శ్వాసవరకు సేవించాడు!

## ఒక వ్యక్తి ఏమి చేయగలడు?

పౌలు తన స్వంత అనుభవమును వివరించాడు. నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడియున్నాను, ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు..... (గలతీ.....2 : 20). సులువైన మాటలలో చెప్పాలంటే, అతడు క్రీస్తుతో మరణించాడు మరియు అతనిలో జీవించుచున్నది క్రీస్తే!

...... తరువాయి భాగము 6వ పేజిలో

नहेम्याह बाइबल कॉलेज
रेसिडेन्शल कॉलेज, चेन्नई।

माध्यम: हिन्दी

सदस्यता के लिए पंजीकृत उम्मीदवार - ATA

सुविख्यात अंतर्राष्ट्रीय मसीही अगुवे तथा पिछले 53 वर्षों से सेवारत वरिष्ठ पासवान

सर्टिफिकेट इन थियोलॉजी – 1 साल

योग्यता 10 वी या अधिक

जल्दी करें!

Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

★ ऑनलाइन कक्षाएं उपलब्ध हैं ★

ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు



భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## ఏప్రిల్ 19 2022 నుండి మే 18 2022 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## దేవుడు తన పనిలో ఉన్నాడు!

### స్తుతించుట కొరకు విషయాలు

| | |
|---|---|
| ఏప్రిల్ 19 : | ఏప్రిల్ 17న నిర్వహించబడిన మా ఆదివారపు కార్యక్రమములను దేవుడు ఆశీర్వదించాడు. |
| ఏప్రిల్ 20 : | దేవుడు సువార్తతో సువార్త అందని ప్రదేశములలో ప్రవేశించుటకు మాకు కృపతో సహాయము చేశాడు. |
| ఏప్రిల్ 21 : | దేవుడ గతనెలలో ప్రతిధ్వనించుపిలుపు పరిచర్యలయొక్క మా కార్యక్రమములన్నిటిని ఆశీర్వదించాడు. |
| ఏప్రిల్ 22 : | మా ఉపసంపాదకులు మరియు వారి కుటుంబములను బట్టి దేవుని స్తుతించుడి. |
| ఏప్రిల్ 23 : | దేవుడు మా ప్రధాన సంఘములోని పురుషుల మీటింగ్‌ను ఆశీర్వదించాడు. |
| ఏప్రిల్ 24 : | దేవుడు 16 భాషలలో మా ముద్రణాయంత్రములో ముద్రించబడి మిషన్‌ఫీల్డులకు పంపించబడుచున్న మా ప్రచురణలను ఆశీర్వదించాడు. |
| ఏప్రిల్ 25 : | దేవుడు మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములను నూతన విశ్వాసులతో నింపుచున్నాడు |
| ఏప్రిల్ 26 : | వారి ప్రార్థనలద్వార మాకు సహకరించుచున్న మా సహకారులను బట్టి దేవుని స్తుతించుడి. |
| ఏప్రిల్ 27 : | రాష్ట్ర కో- ఆర్డినేటర్లు మరియు వారి సహవాసమును బట్టి దేవుని స్తుతించుడి. |
| ఏప్రిల్ 28 : | దేవుడు మా ప్రధాన సంఘములోని మా స్త్రీల మీటింగ్‌ను ఆశీర్వదించాడు |
| ఏప్రిల్ 29 : | మా హింది ఆన్‌లైన్ వేదాంత కోర్సు కొరకు దేవుని స్తుతించుడి. |
| ఏప్రిల్ 30 : | మా సెయింట్ పౌలు మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాల మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సులను బట్టి దేవుని స్తుతించుడి. |
| మే 01 : | మిషన్ పనివారియొక్క గొప్ప సమర్పణను బట్టి దేవుని స్తుతించుడి. |
| మే 02 : | మా పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబము పై దేవుడు అత్యధిక ఆశీర్వాదములను అనుగ్రహించినందుకు ఆయనను స్తుతించుడి. |
| మే 03 : | ప్రతిధ్వనించుపిలుపు పరిచర్యచేయుచున్న ఉద్యోగస్థులను కరోనా వైరస్‌నుండి దేవుడు కాపాడినందుకు ఆయనను స్తుతించుడి. |

### ప్రార్థించుటకొరకు విషయాలు

| | |
|---|---|
| మే 04 : | రష్యా మరియు ఉక్రెయిన మధ్య జరుగుతున్న యుద్ధము విషయమై ప్రార్థించండి మరియు ప్రపంచమంతట సమాధానము నెలకొని ఉండునట్లు ప్రార్థించుడి |
| మే 05 : | దేవుడు ఈ నెలలో ప్రతిధ్వనించుపిలుపు పరిచర్యలకు కావలసిన నిధులను అనుగ్రహించునట్లు ప్రార్థించుము. |
| మే 06 : | క్రైస్తవ సంస్థలన్నిటి కొరకు ప్రార్థించుము. |
| మే 07 : | దేవుడు మా కో-ఆర్డినేటర్లు మరియు పాస్టర్లకు నూతన బలమును ఇచ్చునట్లుప్రార్థించుము |
| మే 08 : | మా ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలకు అత్యంత సమర్పణ కలిగిన పనివారిని తీసుకొనివచ్చునట్లు ప్రార్థించుము. |
| మే 09 : | స్త్రీలు మరియు పిల్లలకు వ్యతిరేకముగ జరుగుచున్న హింస జరుగకుండునట్లు ప్రార్థించుము |
| మే 10 : | ప్రపంచములోని అన్ని దేశములనుండి కరోనా వైరస్ తొలగిపోవునట్లు ప్రార్థించుము. |
| మే 11 : | మా మిషన్ ఫీల్డు పనివారిని బట్టి దేవుని స్తుతించుడి. |
| మే 12 : | మా ప్రార్థన భాగస్వాములు, చందాభాగస్వాములు, విశ్వాసభాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు సువార్త భాగస్వాములు మరియు వారి కుటుంబ సభ్యులను బట్టి దేవుని స్తుతించుడి. |
| మే 13 : | కరోనా జ్వర కారణముచేత తన ప్రియులను పోగొట్టుకున్న కుటుంబముల ఆదరణకొరకు ప్రార్థించుము. |
| మే 14 : | మా ఆంగ్ల ఉపసంపాదకుడైన సహోదరుడు యమ్. పాల్‌రాజ్ తన అనారోగ్యమునుండి పూర్తిగా కోలుకొనునట్లు ప్రార్థించుము. |
| మే 15 : | మా సీనియర్ పాస్టర్ గారి జీవిత చరిత్రను మా పాస్టర్‌గారు పూర్తిచేయునట్లు ప్రార్థించుము. |
| మే 16 : | ప్రపంచమంతట సమాధానము కొరకు ప్రార్థించుము. |
| మే 17 : | మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘముల యొక్క ప్రార్థనవీరులు, నాయకులు మరియు విశ్వాసులకొరకు ప్రార్థించుము. |
| మే 18 : | దేవుడు నిరంతరము మా సీనియర్ పాస్టరైన యస్. శ్యామ్ సెల్వ రాజ్‌ను మరియు అయన కుటుంబ సభ్యులను ప్రతి విధమైన కీడునుండి తప్పించునట్లు ప్రార్థించుము. |

4వ పేజి తరువాయి భాగము..

అందరు క్రీస్తు మందలోనికి రావాలనేది దేవుని చిత్తమైయున్నది, రక్షణ అను గొప్ప బహుమానమును పొందుకొని ఆయనకొరకు జీవించి దేవుని రాజ్యములో ప్రవేశించాల నేది దేవుని చిత్తము. పౌలు ప్రతి ఒక్కరిని బ్రతిమాలుకొనుచున్నాడు.

కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించు కొనుడని దేవుని వాత్సల్యము నుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది (రోమా 12 : 1).

అతడు ఇంకా చెప్పునదేమనగా, ..... మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణ మునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతన మగుట వలన రూపాంతరము పొందుడి (రోమా 12:2). తనతో జీవించుటకు ప్రతిఒక్కరు సమర్పణ కలిగిన జీవితము జీవించాలని ప్రభువు కోరుకొనుచున్నాడు మరియు రెండవ రాకడలో, మనము దేవుని బూరను వినినప్పుడు, రూపాంతరము యొక్క అనుభవమును పొందుము, పరలోకమునకు వెళ్లి మధ్యాకాశములో మేఘములలో ప్రభువైన యేసును కలుసుకొని పునరుత్థానుడైన యేసు శక్తిచేత పునరుత్థానము చెంది పరలోకపు ద్వారములలోనికి ప్రవేశించి తన సింహాసన ముమీద కూర్చున్న సర్వశక్తుడైన తండ్రిని కలుసుకొనుము (కీర్తన 11 : 4).

## ప్రపంచము ఎక్కడికి వెళ్లుచున్నది?

సాతానుయొక్క మోసపూరితమైన పద్ధతుల ద్వార లోకప్రజలు ఆకర్షించబడుచున్నారు మరియు వారు వాడిచేత అస్థిరులై, లోకపు సుఖాలకు ఆకర్షితులై చెడిపోవుచున్నారు మరియు వాడు వారియొక్క సమాధాన మును తీసివేసి వారిని పిచ్చివారిగా చేసి తన ప్రపంచములోనికి నడిపించుచున్నాడు. ప్రపంచము వాడు చూపించు ప్రదర్శనకు ఆకర్షితమవుచున్నది! వారి చుట్టు ఉన్నటువంటి మరణపు గాయమును వారు గమనించడము లేదు! వారు అరుదుగా దేవుని వాక్యమునకు తమ చెవిని ఇచ్చువారుగా ఉన్నారు. సిలువయొక్క బోధలు వారికి శాపగ్రస్తముగా ఉన్నాయి. వారు వారిని గురించి మరియు లోకమును గురించి గొప్పగా చెప్పుకొందురు. వారు వారియొక్క సుందరమైన ఇళ్లను గురించి, కార్లవంటి పడవలు, ఐశ్వర్యము, బ్యాంక్ నిల్వ, భార్య మరియు పిల్లలు అను మొదలగువాటి గురించి అతిశయించుదురు, అయితే క్రీస్తును కోల్పోయిన వారుగా ఉన్నారు. కోవిడ్ 19 మహమ్మారి అనేకుల ప్రాణములను తీసివేసినది. ఆక్సిజన్ సిలిండర్‌లను వెదకుచు ప్రజలు ప్రాణభయముతో కొట్టుమిట్టాడుచుండిరి! అనేకులు అది లేని కారణముచేత చనిపోయారు. ఈ కరోనా కారణముచేత ప్రపంచములోని అనేక భాగములలో జీవితము ఎంతో కష్టముగా ఉండినది. ఐరోపా దేశాలలో ఇటీవల చైనా నందు వర్షము 1000 సంవత్సరములలో ఎప్పుడు సంభవించని విధముగా అన్ని రికార్డులను బద్ధలుచేసినది! కొండచరియలు విరిగివడటము, అగ్నిపర్వతములుబద్ధలు కావడము, భూకంపములు అను మొదలగునవి సంభవించాయి. ప్రజల జీవితమును చాలా కష్టముగా చేసినది. అయినప్పటికి వారిని వారు తగ్గించుకొనరు మరియు వారికి కలిగియున్నవాటిని గురించి అతిశయించుట మానరు!

బైబిల్ సెలవిచ్చునదేమనగా-జ్ఞాని తన జ్ఞానమునుబట్టియు శూరుడు తన శౌర్యమును బట్టియు అతిశయించకూడదు, ఐశ్వర్యవంతుడు తన ఐశ్వర్యమునుబట్టి అతిశయించకూడదు. అతిశయించువాడు దేనినిబట్టి అతిశయింప వలెననగా, భూమిమీద కృపచూపుచు నీతి న్యాయములు జరిగించుచున్న యెహోవాను నేనేయని గ్రహించి నన్ను పరిశీలనగా తెలిసికొను టనుబట్టియే అతిశయింపవలెను, అట్టివాటిలో నేనానందించువాడనని యెహోవా సెలవిచ్చు చున్నాడు (యిర్మీయా 9 : 23,24).

భూమిమీద, ప్రభువు మాత్రమే ప్రేమ కలిగి దయను,నీతి మరియు న్యాయమును జరిగించు చున్నాడు. ప్రభువు సర్వోన్నతుడైయున్నాడు. భూమ్యాకాశములను కలుగజేసిన యేసుక్రీస్తుకన్న గొప్పవారు పరలోకమందును మరియు భూమి మీదను ఏ శక్తియు లేదు. ఇందుకోసమే పరిశుద్ధుడైన పౌలు క్రిందివిధముగా చెప్పాడు-

అయితే మన ప్రభువైన యేసుక్రీస్తు సిలువయందు తప్ప మరి దేనియందును అతిశయించుట నాకు దూరమవును గాక, దానివలన నాకు లోకమును లోకమునకు నేనును సిలువవేయబడియున్నాము (గలతీ 6 : 14).

పౌలు, లోకములో ఉన్నను దానికి సిలువవేయ బడియున్నాడు మరియు అతనికి లోకము సిలువవేయబడియున్నది. లోకము తనకు ఇష్టమొచ్చినట్లు అతనిని ఉపయోగించుకొనలేదు, అయితే అది అతనితో సిలువవేయబడియున్నది! తమిళములో ఒక దైవజనుడు ఈ విధముగా పాటను కూర్చాడు, మెన్మాయి పరట్టువెన్.

నేను ఆయన నామమును గొప్పచేయుదును
నేను ఆయన నామమును గొప్పచేయుదును
నేను యేసు ప్రేమను మాత్రమే గొప్ప చేయుదును!
సిలువయే నాకు శృంగము, సిలువయే నాకు ఆశ్రయస్థానము,
యేసు నీకు స్తోత్రము, నీకు స్తోత్రము.


నెహెమ్యా బైబిల్ సాయంకాల కళాశాల,

చేపక్ మరియు సంతోషపురమ్, చెన్నై.

మీడియమ్: తమిళ్

Regd. Candidate for Membership ATA NEHEMIAH BIBLE COLLEGE CHENNAI ★ ECHO OF HIS CALL ★ Estd.: 1969

సభ్యత్వముకొరకు రిజిస్టర్ చేసుకొన్న క్యాండిడేట్ ఏసియా థియాలజికల్ అసోసియేషన్ (ATA)
గడచిన 53 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది

సర్టిఫికేట్ ఇన్ థియాలజీ : ఒక సంవత్సరము

అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, BELLS ROAD, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

కల్వరియొక్క క్రీస్తుకు స్తోత్రము!
నేను సిలువవేయబడ్డాను, నేను సిలువ వేయబడ్డాను
నేను కాదు, గాని క్రీస్తే
నాయందు నేను చూపుదును!
నేను సిలువను మోయుదును, నేను సిలువను మోయుదును
నేను బాధను భరించుదును
యేసు మహిమార్థమై!
ఇది ప్రతి క్రైస్తవుని యొక్క పాటయై ఉండాలి!

మన దేవుడు త్రియేక దేవుడు. ఆయన క్రీస్తుగా, ప్రభువు దూతగా, అనగా ఆశీర్వదించు మరియు కాపాడు ప్రభువుగా ప్రత్యక్షమవును. ఆయన దేవునిగా, కార్యములుచేయువానిగా ప్రత్యక్షమవును, ప్రభువైన దేవుడు అందరికి సమస్తమును అనుగ్రహించు దేవుడైయున్నాడు. ఆయనకు మరొక ప్రత్యక్షతకూడ ఉన్నది, నిత్యుడగు తండ్రి, అనగా సృష్టికి ముందు సృష్టి సమయములో మరియు తరువాత ఉండువాడు. ఇందుకోసమే మన దేవుడు భయంకరుడైన దేవుడు!

పరిశుద్ధుడైన పౌలు ప్రభువును మరియెక్కువగా తెలుసుకోవాలని అనుకున్నాడు. యేసే క్రీస్తయియున్నాడు అనే కొద్ది జ్ఞానముతో అతడు సంతృప్తి చెందలేదు. యేసే స్వయముగా చెప్పినదేమనగా, అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము (యోహాను 17 : 3).

క్రీస్తును ఎరుగాలి అనే తపనలో, పౌలు అతనికి ఒకప్పుడు ఏవైతే లాభకరములుగ ఉన్నాయో అనగా అతని పితరులు, ఐశ్వర్యము, ధర్మశాస్త్రమునందు జ్ఞానము, రోమా పౌరసత్వము మొదలగువాటిని అతడు క్రీస్తు కొరకు నష్టముగా ఎంచుకున్నాడు. ఏ విధముచేతనైనను మృతులలోనుండి నాకు పునరుత్థానము కలుగవలెనని, ఆయన మరణ విషయములో సమానానుభవముగలవాడనై, ఆయనను ఆయన పునరుత్థాన బలమును ఎరుగునిమిత్తమును, ఆయన శ్రమలలో పాలివాడనగుట యెట్టిదో యెరుగునిమిత్తమును సమస్తమును నష్టపరచుకొని వాటిని పెంటతో సమానముగా ఎంచుకొనుచున్నాను ( ఫిలిప్పీ.. 3 : 7,10,11).

ఫాదరైన బెర్క్‌మాన్స్ ఈ విధముగా పాడాడు.
ఓ నా రాజా నీ సన్నిధి చాలును,
ఎల్లప్పుడు నాకు చాలును,
నీ సన్నిధి, నీ సన్నిధి
నీ దైవ సన్నిధి!
ఇంకను నేను మిమ్ములను అధికముగా ఎరుగుదును
ఇంకను నేను మీకు దగ్గరగా వచ్చుదును!

## యేసు పిలుచుచున్నాడు!

ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్తజనులారా, నాయొద్దకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగజేతును (మత్తయి 11 : 28).

ఈ పిలుపు ఆయన ప్రజలైన యూదులకు మాత్రమే కాదు గాని ప్రపంచమంతటికి, దేశము, జాతి మరియు భాష అను బేధము లేకుండ అందరికి సంబంధించినది. యేసు ఈ విధముగా చెప్పాడు-నేను ప్రేమించు వారినందరిని గద్దించి శిక్షించుచు న్నాను గనుక నీవు ఆసక్తి కలిగి మారుమనస్సు పొందుము. ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపుతీసినయెడల, నేను అతనియొద్దకు వచ్చి అతనితో నేనును, నాతో కూడ అతడును భోజనము చేయుదుము (ప్రకటన 3 : 19,20).

బైబిల్ సెలవిచ్చునదేమనగా- ఆయనే మన పాపములకు శాంతికరమైయున్నాడు, మన పాపములకు మాత్రమేకాదు, సర్వలోకము నకును శాంతికరమైయున్నాడు (1 యోహాను 2 : 2).

లోకరక్షణకొరకై క్రీస్తు సిలువను హత్తుకున్నాడు. ఆదాము మొదలుకొని యేసుక్రీస్తువరకు అనేకమంది ప్రజలచేత తన రాజ్యమును ప్రభువు నింపుటకు కోరుకున్నాడు! ప్రపంచములో రాజుల రాజుగా వేయియేండ్ల పరిపాలన ద్వార మరొక భాగముతో నింపవలయునని ఆయన ప్రణాళికలను కలిగియున్నాడు! తరువాత శ్రమలకాలమున దేవదూతల చేత వారి నొసళ్లయందు ముద్రించబడిన 12 గోత్రములకు చెందిన యూదులకొరకు ఆయన మరొకసారి మరణించాడు.

ఇప్పుడే సిలువయొద్దనుండి కృప మరియు కనికరము ప్రవహించుచున్నది! ప్రాచీన కాలములో ప్రజలు మందసము నుండి కృపను పొందుకున్నాడు, అనగా పరిశుద్ధ స్థలము మరియు అతి పరిశుద్ధస్థలమును వేరుచేయు తెరవెనుక ఉంచబడిన దేవుని మందసము నుండి కృపను పొందుకొనువారు. అయితే ప్రస్తుతము ఆ కృప సిలువయొద్దనుండి వచ్చును! సిలువవైపు చూచు ప్రజలు వారి ప్రాచీన స్వభావములో మరణించి క్రీస్తుకొరకు మరణిస్తారు. జీవించువారు క్రీస్తుకొరకు జీవించుచు దేవుని రాజ్యమును స్వతంత్రించు కొందురు.

## శిష్యులకు పిలుపు

శిష్యుల పిలుపు విశ్వాసులయొక్క పిలుపునుండి వేరైయున్నది. శిష్యుల పిలుపు గొప్ప బాధ మరియు త్యాగముతో కూడుకొనియున్నది. స్వార్థ జీవితము, కుటుంబము మరియు ఇంటిని విడిచిపెట్టడము సులువైనది కాదు. అయితే లోక విషయములను విడిచిపెట్టి యేసును వెంబండించుట అనునది గొప్ప విషయము! వారు గొప్ప ఘనతలతో బహుమానమును పొందుదురు! ఆయన శిష్యులు ఆ విధమైన పిలుపును ఎన్నుకొన్నారు మరియు వారు అపొస్తలులు అయ్యారు. నేడు అనేకమంది ప్రజలు వారిని వారే అపొస్తలులుగా పిలుచుకొనుచున్నారు! త్యాగము అనేది ఏమి లేకుండ సంఘములనుస్థాపించటము మరియు ఇతర కార్యక్రమములను చేయుచున్నారు.

యేసు చెప్పినదేమనగా-నన్ను వెంబడింప గోరువాడు తన్ను తాను ఉపేక్షించుకొని తన సిలువయెత్తికొని నన్ను వెంబడింపవలెను (మార్కు 8 : 34). పేతురు ఇదిగో మేము సమస్తమును విడిచిపెట్టి నిన్ను వెంబడించి తిమని ఆయనతో చెప్పసాగెను. అందుకు యేసు ఇట్లనెను నా నిమిత్తమును సువార్త నిమిత్తమును ఇంటినైనను అన్నదమ్ములనైనను అక్క చెల్లెండ్రనైనను తలిదండ్రులనైనను పిల్ల ననైనను భూములనైనను విడిచినవాడు ఇప్పుడు ఇహమందు హింసలతో పాటు నూరంతలుగా ఇండ్లను అన్నదమ్ములను అక్కచెల్లెండ్రను తల్లులను పిల్లలను భూములను, రాబోవు లోకమందు నిత్యజీవమును పొందునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను (మార్కు 10 : 28-30). ప్రభువునకు ఇచ్చువారు పేదలుగా ఉండరు! యేసువారితో ఇట్లనెను ప్రపంచ పునర్జననమందు మనుష్యకుమారుడు తన మహిమగల సింహాసనముమీద ఆసీనుడైయుండునప్పుడు నన్ను వెంబండించిన మీరును పండ్రెండు సింహాసనములమీద ఆసీనులై ఇశ్రాయేలు పండ్రెడు గోత్రములవారికి తీర్పుతీర్చుదురు (మత్తయి 19 : 27,28).

సిలువ తనను వెంబడించువానికి అనేకమైన ఆశీర్వాదములు తీసుకొనివచ్చును. అయితే సిలువయొక్క బోధ అనేకులకు వెర్రితనముగా కనిపిస్తుంది. వారు సాతాను యొక్క కబంధహస్తములతో చిక్కుకొని నాశనము వైపునకు నడుస్తున్నారు. ఏదిఏమైనా, క్రీస్తు యొక్క ప్రేమను రుచిచూచిన ప్రతి క్రైస్తవుడు మరియు సిలువయొక్క గొప్పతనమును సంతోషించు క్రైస్తవుడు నాశనమునకు వెళుచున్న వారిని పిలిచి క్రీస్తు ప్రేమక్రిందికి మరియు సిలువయొక్క గొప్పతనము క్రిందికి తీసుకొనిరావాలి! మనకు సిలువ బోధ దేవుని శక్తియై ఉన్నది! ఆమెన్!!

************



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి

# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## దేవుని చేత మంచి పరిస్థితులు అనుగ్రహించబడ్డాయి

ఒక చిన్న గ్రామమైన కన్నాతువిలైలోని ప్రభుత్వ పాఠశాలయందు నా ప్రాథమిక విద్యను ముగించిన తరువాత నా తలిదండ్రులు నన్ను ఒక క్రైస్తవ మాధ్యమిక పాఠశాలలో చేర్పించారు దానిపేరు హ్యాకర్ మెమోరియల్ అప్పర్ ప్రైమరీ పాఠశాలనందు (నెయ్యూరు) నేను




Government School, Kannatuvilai



Hacker Memorial Upper Primary School



Government High School, Eranial



Lakshmipuram College

ఆత్మీయ విధానములతో పెరుగులాగున అక్కడ చేర్పించడము జరిగినది. ఈ పాఠశాలలో నాకు మొదటగా ఇంగ్లీషు బోధించబడినది అప్పుడు నేను ఆరవ తరగతి చదువుచున్నాను. ఆ పాఠశాల ఒక చిన్న పట్టణము దాని పేరు నెయ్యూరు అది నా ఇంటినుండి 5 కిలోమీటర్ల దూరములో ఉన్నది. నేను ప్రతిరోజు పాఠశాలకు నడుచుకొనుచు 10 కిలోమీటర్లు వెళ్లి వచ్చునట్లు నా తలిదండ్రులు నాకు శిక్షణను ఇచ్చారు. నేను ప్రేమ, జ్ఞానము, సమర్పణ మరియు ఆ పాఠశాలలోని ఉపాధ్యాయుల సమర్పణకు ఆకర్షితుడను అయ్యాను. తరువాత నేను ఎరనియల్‌లో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాల మరియు నెయ్యూరులోని లక్ష్మీపురమ్‌నందు ఉన్న ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాలలో చదువుకున్నాను.

రెవరెండ్. కేసరి, శ్రీ. ముత్తయ్య (హెడ్‌మాస్టర్), శ్రీ. సి. దేవదాసు, శ్రీ.



Photo taken on the retirement day of Mr. C. Devadhas (Sitting : 4th person from Left to Right)

సుందరరాజ్ మరియు స్త్రీ ఉపాధ్యాయులైన శ్రీమతి. స్టెల్లా హెప్సిబా చెల్లప్ప, శ్రీమతి. బి. అన్నాబాయి మోజెస్, శ్రీమతి. జె. సరోజ థాంగవడివు, శ్రీమతి. ఎథాజ్, శ్రీమతి. పి. లిసి, మరియు ఇతరులు అనగా ఎవరి సమర్పణయైతే నన్ను దేవునికి భయపడు వ్యక్తిగా చేసినదో వారు. నేను కొన్ని శారీరక రుగ్మతలు కలిగియున్నందున సిగ్గు స్వభావమును కలిగియుండి ఇతర విద్యార్థులతో కలిసేవాడిని కాను. నా ఉపాధ్యాయులైన శ్రీ. సి. దేవదాసు, శ్రీ. సుందరరాజ్, శ్రీమతి. బి. అన్నాబాయి మోజెస్, శ్రీమతి స్టెల్లా హెప్సిబా చెల్లప్ప మరియు శ్రీమతి. జె. సరోజ థాంగవడివు అను వీరు నేను ఉన్నత స్థితిలోనికి వచ్చుటలో నన్ను ప్రేరేపించుటయందు ప్రాముఖ్యమైన పాత్రను పోషించారు.

దైవిక ప్రేమ మరియు శ్రద్ధను నా ఉపాధ్యాయులు నా పట్ల చూపించడము



Mrs. B. Annabai Moses, Mrs. Stella Hepsibah and Mrs. J. Saroja Thangavadivu (Left to Right)

చేత అదే నన్ను జీవముగల దేవుడైన యేసుక్రీస్తు వైపు నడిపించినది. పేదలను మరియు అనేకమైన రుగ్మతలతో అణగద్రొక్కబడిన ప్రజలను ఏ విధముగా ప్రేమించాలో వారు నాకు నేర్పించారు. ఆ పాఠశాలనందు బైబిల్‌నందు ఉన్న అనేక రహస్యములు కూడ నా ఉపాధ్యాయులు నాకు బోధించారు. క్రిందనున్న బైబిల్ అధ్యాయములను నేను కంఠస్థము చేశాను. కీర్తనలు 1, 2, 23, 91, 121, 136, 1 కొరింథీ... 13 అధ్యాయము, మత్తయి 4,5,6 అధ్యాయములను నా యౌవన కాలములోనే నేర్చుకున్నాను. నేను కష్టపడి పనిచేయుట, నిజాయితీ మరియు మోహమాటము లేని జీవితము అను వీటియొక్క ప్రాధాన్యతను కూడ నేర్చుకున్నాను. ఈ అనుభవాలే నేను పెరిగినప్పుడు సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలను ప్రారంభించుటకు నాకు ప్రేరేపణను ఇచ్చాయి. నా సమీప సహ విద్యార్థులైన సహోదరడు. బి. ఇమ్మానుయేల్ మనోహరన్,



Bro. B. Emmanuel Manoharan



Bro. G. Jeyananda Paulmony (late)

రెవరెండ్. శ్యామ్ యేసుదాసు, బ్రదర్. చార్లెస్ పెర్న్ బెంట్లీ, బ్రదర్. హంఫ్రీ వినిస్టర్, బ్రదర్. థాంగరాసల్స బ్రదర్. హారిసన్ ఫెస్టుస్ జోయిల్, బ్రదర్. రవి దేవదానమ్, బ్రదర్. డి.డి. రాజన్, బ్రదర్ ఆడ్సన్ మోహన్, రెవరెండ్. డాక్టర్. ఎ. సెల్వరాజ్ మరియు బ్రదర్. జి. జెయానంద పౌల్మోని అను వీరందరు నా ఆత్మీయ స్నేహితులు. వీరందరు ప్రస్తుతము మన ప్రభువైన యేసుక్రీస్తు పరిచర్యలలో ప్రాముఖ్యమైనవారుగా ఉన్నారు, అయితే వారిలో ఇద్దరు అనగా సహోదరుడు. హారిసన్ ఫెస్టుస్ జోయెలె మరియు బ్రదర్. జి. జెయానంద పౌల్మోని ప్రభువునందు మరణించారు.

ఇట్లు ప్రభువైన దేవుడు క్రమక్రమముగా బలమైన పునాది వేశాడు, కాబట్టి నేను దేవుని సేవకుడిగా మారాను మరియు ప్రభువు యొక్క పరిచర్యను మరియు ఆత్మీయతయొక్క లోతును ప్రేమించేవాడినిగా మార్పు చెందాను. ■ ■ ■

# నెహెమ్యా బైబిల్ కళాశాల నుండి వార్తలు

గత కొన్ని సంవత్సరములు కోవిడ్ 19 కారణముచేత మా పరిచర్యలు ఆర్థికముగా ఎంతగానో ప్రభావితము చెందాయి. దేవుని కృపచేత, మేము అన్ని కష్ట పరిస్థితులను జయించుటకు ప్రయత్నించుచున్నాము దేవునికి



మహిమ కలుగును గాక.

ఏసియన్ వేదాంత సంస్థ (ఎ టి ఎ) ద్వార నియమించబడిన నియమాల ప్రకారము, అనగా ఈ సంస్థకు మా కళాశాల సభ్యత్వము కొరకై రిజిస్టర్డ్ చేసుకొన్నది, మా విద్యార్థులు ప్రతి దినము ఉపయోగించుకొనుటకు గాను మేము 8,000 పుస్తకమములను గ్రంథాలయమునందు కలిగియుండాలి. మేము దాదాపు 2,000 పుస్తకములను మాత్రమే కలిగియుంటిమి. మిగిలిన పుస్తకములు కొని వాటిని క్రమముగా ఉంచుటకు మాకు ఆధారము లేకుండెను. అయితే చాలా కాలమునుండి ఈ అవసరత కొరకు మేము ప్రార్థించుచుంటిమి.

మా ప్రార్థనలకు జవాబుగా, మా స్నేహితులలో ఒకరు 4,000 పుస్తకములను మాకు ఉచితముగా ఇచ్చారు. గొప్ప ప్రయత్నముతో, మేము 18 స్టీల్ సెల్ఫ్స్‌ను దేవుని కృపచేత కొని వాటిని సురక్షితముగా మరియు క్రమములో ఉంచాము.

ప్రస్తుతము, మేము వాటి టైటిల్లను మరియు ఈ పుస్తకముల వివరములను కంప్యూటర్‌లో అప్‌లోడ్ చేసి వాటిని క్రమ పద్ధతిలో ఉంచవలసి యున్నది, అయితే ఇది గొప్ప ఆర్థిక ఖర్చుతో మరియు కష్టమైన పనితో కూడుకొనియున్నది. ఇప్పటికే మేము మా నెహెమ్యా బైబిల్ కళాశాల ఉద్యోగస్థులకు, కాపరులకు మరియు పనివారికి, ముద్రణ కాగితపు ఖర్చులు, ముద్రణాయంత్రమునకు సంబంధించిన వస్తువులు, ప్రయాణ ఖర్చులు అను మొదలగు విషయాలలో ఆర్థిక భారమును కలిగియున్నాము. ఈ విషయాలను మేము పత్రికలలో ప్రచురించడము లేదు. అయితే మేము ప్రతి నెల ఈ ఖర్చులను గొప్ప విశ్వాసము మరియు ప్రార్థనలు చేయుట ద్వార మరియు గొప్ప ప్రయత్నాలు చేయుట ద్వార వీటినన్నిటిని పరిష్కరించుకొనగలుగుచున్నాము. ఈ సమయములో, కంప్యూటర్‌లో వీటికి సంబంధించిన సమాచారమును అప్‌లోడ్ చేయుటకును మరియు పుస్తకములను నిర్వహించుట కొరకును మరియు నెహెమ్యా బైబిల్ కళాశాల యొక్క విద్యార్థులు ఉపయోగించుకొనే విధముగా తీర్చిదిద్దుటకును, మేము క్రిందనున్న వాటిని అత్యవసరముగా అక్కఱ కలిగియున్నాము.



| | |
|---|---|
| 1. రెండు కంప్యూటర్లు ఒక్కొక్కదాని వెల 55,000 | - 1,10,000 రూపాయలు |
| 2. కంప్యూటర్లకు కావలసిన సాఫ్ట్‌వేర్ | -20,000 రూపాయలు |
| 3. పుస్తకముల యొక్క సమాచారమును కంప్యూటర్‌లో అప్‌లోడ్ చేయుటకు | - 30,000 రూపాయలు |
| 4. ఇతర ఖర్చులు | - 10,000 రూపాయలు |
| మొత్తము | - 1,70,000 రూపాయలు |

ఈ అత్యవసర అక్కఱలను తీర్చుటకు మేను ఇబ్బందిని కలిగియున్నాము. దయచేసి ఈ అక్కఱకొరకై భారముతో నిజముగా ప్రార్థించాలని కోరుచున్నాము. ప్రభువు మీ హృదయమును ప్రేరేపిస్తే, మీరు కొంత మొత్తమును లేక పైన తెలుపబడిన అక్కఱలలో ఏదో ఒకదానిని లేక పూర్తి మొత్తమును ఇవ్వగలరు. మాకు సహాయము చేయుటకు మా స్నేహితులను బలవంతము చేయుట అనేది మా అలవాటు కాదు. మేము దీనిని పంచుకొనుచున్నాము ఏలయనగా మీరు మా జతపనివారు. దయచేసి మమ్ములను తప్పుగా అర్థము చేసుకొనవద్దు. దయచేసి ఈ విన్నపము కొరకు ప్రార్థించుము.

మేము కూడ మీ కొరకు ప్రార్థిస్తాము. ప్రభువైన యేసుక్రీస్తు మిమ్ములను అత్యధికముగా ఆశీర్వదించునుగాక!

-Editor

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/21-23 WPP.No.TN/PMG(CCR)/WPP-217/21-23

## Echo of His Call

**YouTube**
Please subscribe

Kindly view and subscribe our **Echo of His Call YouTube Channel** when you get time. Thanks.
- Editor

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

Branch : **Triplicane, Chennai-5**
Name : **S. Sam Selva Raj**
A/C No. : **1023 2934 679**
IFSC : **SBIN 00 00 249**
SWIFT CODE : **SBI NIN BB 455**

### *2. Bank : ICICI Bank*

Branch : **Anna Salai, Chennai-6**
Name : **Echo of His Call**
A/C No. : **6038 0502 2319**
IFSC : **ICIC 000 6038**

### *3. Bank : State Bank of India*

**(This Account is for Tax Exemption for Indians only )**

Branch : **Triplicane, Chennai-5**
Name : **Echo of His Call Educational Trust**
A/C No. : **1023 2923 805**
IFSC : **SBIN 00 00 249**

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**
*****
**E.mail : sam@echoofhiscall.org**

## ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-** **జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్ము‌ను నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :
**ECHO OF HIS CALL**
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATIONS BY ONLINE ALSO**

**Regd. with the RNI under No . 63655/95**
**Licenced to post without pre-payment**
**Postal Regn. No. TN/CH (C) /193/21-23**
**Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/21-23**
**Date of Publication: First week of every month**
**Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"**
on 6th APRIL, 2022

**If un-delivered please return to:**
**ECHO OF HIS CALL (TELUGU)**
**P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.**
**Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766**

***JESUS LOVES YOU!***

**To**

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by him at **Echo of His Call Printers**, New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**